


శుక్రవారం | 8 | మే | 2026 ◆ పేజీలు : 6

# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

- నిధుల్లో అత్యధిక భాగం మారుమూల ప్రాంతాలకే కేటాయిస్తా
- మధిర మండలంలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి విస్తృత పర్యటన
- నియోజకవర్గంలో రూ.52లక్షల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు.



**మధిర ప్రజా జ్యోతి** గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. గురువారం ఆయన మధిర మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మిగతా 2 లో...



- ప్రాజెక్ట్ వారీగా సమస్యలను నివేదికల్లో స్పష్టంగా పేర్కొనాలి
- కేజీబీవీ పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి
- విద్య, వైద్య మౌలిక వసతుల నిర్మాణ పనులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

# విద్య, వైద్య మౌలిక వసతుల నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** జిల్లాలో కొనసాగుతున్న విద్య, వైద్య మౌలిక వసతుల అభివృద్ధి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు నాణ్యమైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గురువారం కలెక్టరేట్ లో సంబంధిత శాఖల అధికారులతో కలిసి విద్య, వైద్య రంగాల మౌళిక వసతుల నిర్మాణ పనుల పురోగతిపై సమీక్షించారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, పనులను నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా జిల్లాలో 15 జూనియర్ కళాశాలల మరమ్మతు పనులు, అమ్మ ఆదర్శ పాఠశాల పనులు చేపడుతున్నట్లు తెలిపారు.ఇకపై నిర్వహించే ప్రతి సమీక్ష మిగతా 2 లో...

# ఖమ్మం నగర అభివృద్ధికి రాజకీయాలకతీతంగా కృషి

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

- దేశవ్యాప్తంగా ఖమ్మం జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకుని వచ్చాం
- ప్రజలకు సేవ చేయడమే జీవిత లక్ష్యం

ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రివర్యులు తుమ్మల



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** ఖమ్మం నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజలకు మెరుగైన మౌళిక సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం రాజకీయాలకతీతంగా కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో పర్యటించి పలు సీసీ డ్రైన్, రోడ్డు నిర్మాణ పనులకు, యుపిఎస్ పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసి, నేతాజీ పార్క్, మిగతా 2 లో...

# ఇంటర్మీడియట్ అడ్వాన్స్ డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పరీక్షల నిర్వహణపై అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మే 13 నుండి ప్రారంభమయ్యే పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు మిగతా 2 లో...

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

- సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆదేశం



**కల్లూరు మే 07: ప్రజా జ్యోతి** సత్తుపల్లి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిపై గౌరవనీయులైన సబ్-కలెక్టర్ అజయ్ యాదవ్ నియోజకవర్గ ప్రత్యేక అధికారి గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈలు పాల్గొన్నారు. మంజూరైన ఇండ్లు, ఇప్పటివరకు పూర్తయిన ఇండ్లు, వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న ఇండ్ల వివరాలను అధికారులు నివేదించారు. లబ్ధిదారుల వారీగా పురోగతిని సబ్-కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా సబ్-కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్ణీత గడువులోగా అన్ని ఇండ్ల నిర్మాణాలు పూర్తిచేసి అర్హులైన లబ్ధిదారులకు గృహప్రవేశ కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేశారు.ప్రతి దశలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా జాప్యం జరిగితే తక్షణమే పరిష్కరించాలని మిగతా 2 లో...

## విద్య, వైద్య మౌలిక వసతుల నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

సమావేశానికి ప్రాజెక్ట్ వారీగా ఎదురవుతున్న సమస్యలను స్పష్టంగా నివేదికల్లో పొందుపరచాలని అధికారులను ఆదేశించారు. విద్య, వైద్య మౌలిక వసతుల అభివృద్ధి పనుల్లో ఎదురయ్యే ఏవైనా సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు.టీజీఎంఎస్ఐడీసీ ఆధ్వర్యంలో 50 లక్షలకు పైబడిన 11 ప్రాజెక్టులు అమలులో ఉన్నాయని,తిరుమలాయపాలెంలో 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 50 పడకలకు విస్తరించడం, జిల్లాలో జరుగుతున్న 100 పడకల ఆసుపత్రుల నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.టీజీఈడబ్ల్యూఐడీసీ ద్వారా 50 లక్షలకు పైబడిన 24 ప్రాజెక్టులు అమలులో ఉన్నాయని, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. అన్ని భవిత కేంద్రాల పనులను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని,వైరా జూనియర్ కళాశాల అదనపు తరగతి గదుల టెండర్ ప్రక్రియను త్వరగా ముగించాలని తెలిపారు.కెజిబివి పనులను సమయానికి పూర్తి చేయడంతో పాటు నిధులను క్రమం తప్పకుండా వినియోగించాలన్నారు. 14 కేజీబీవీ పనులకు నాబార్డ్ నిధులు మంజూరైనందున పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో పీఆర్ ఎస్ఈ వై. వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ ఎం.యాకోబు,టీజీఈడబ్ల్యూఐడీసీ ఈఈ బుగ్గయ్య, టీజీఎంఎస్ఐడీసీ ఈఈ టి. ఉమా మహేష్, ఆర్ అండ్ బి ఈఈ ఎం.ఎ. బషీర్, పీఆర్ ఈఈ యు. మహేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ అడ్వాన్స్ డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి...)

కల్పించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల దగ్గర జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని పోలీసు శాఖ అధికారులకు సూచించారు. పరీక్ష ప్రశ్నపత్రాల భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలకు మొదటి సంవత్సరం 10,344 మంది, ద్వితీయ సంవత్సరం 3562 మంది మొత్తం 13906 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. మొత్తం 37 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఈ సమావేశంలో డీఐఈఓ కె. రవిబాబు, డిఈసి సభ్యులు ఎం సింహాచలం, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు,టిజిఎస్పీడిసీల్,ఆర్టీసీ, గురుకుల డిసిఓ, ఆర్సిఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

సూచించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అర్హులందరికీ సకాలంలో ఇండ్లు అందేలా ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, నిర్మాణ నాణ్యతలో రాజీపడవద్దని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు.

# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి...)

నియోజకవర్గంలో పలు గ్రామాల్లో రూ.52లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్ల పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు, పూర్తయిన పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనకు కేటాయించే నిధుల్లో అత్యధిక భాగాన్ని గ్రామాలు, మారుమూల ప్రాంతాలు, ఎస్సీ, ఎస్టీ కాలనీల అభివృద్ధికి కేటాయిస్తానని ప్రకటించారు. వెనుకబడిన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే కాంగ్రెస్ ప్రథమ ప్రాధాన్యతని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి, అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తోందని,తాను ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మధిర మండలంలో పర్యటించి వంగవీడులో రూ.5 లక్షలు, నిధనపురంలో 5 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించగా, సిరిపురంలో రూ.5 లక్షలు మరియు రాయపట్నంలో 5 లక్షల రూపాయలతో చేపట్టనున్న కొత్త పనులకు శంకుస్థాపన చేశారు. ఒకే రోజు మొత్తం 12 ప్రాంతాల్లో సుమారు రూ. 52 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి పల్లెల్లో ప్రగతి పరుగులకు బాటలు వేశారు. అనంతరం వంగవీడు గ్రామంలో ఇటీవల నీటిలో మునిగి చనిపోయిన చిన్నారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా. కోట రాంబాబు, డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, పిఎసిఎస్ చైర్మన్ కటికల సీతారామిరెడ్డి, కౌన్సిలర్ యన్నం కోటేశ్వరరావు, దేవిశెట్టి రంగారావు, టి ఏ సి మెంబర్ ఉమ్మినేని కృష్ణ, అమరవాది సత్యనారాయణరెడ్డి, కర్నాటి రామారావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, ఎర్రగుంట రమేష్, వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, అద్దంకి రవికుమార్, గొల్ల ఉద్దండయ్య, దుంప వెంకటేశ్వర్ రెడ్డి, అయిలూరి జనార్ధన్ రెడ్డి, బండి వెంకటేశ్వర్లు, అక్కినపల్లి నాగేశ్వరరావు, తమ్మిశెట్టి బాలకృష్ణ, ఆయా గ్రామ సర్పంచులు, వార్డు మెంబర్లు మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగర అభివృద్ధికి రాజకీయాలకతీతంగా కృషి

(మొదటి పేజీ తరువాయి...)

డి.ఎఫ్.టి. స్కీమ్ క్రింద త్రాగునీరు సరఫరా సౌకర్యాన్ని మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు.ముందుగా 46 వ డివిజన్ సారథి నగర్ ఆర్.యు.బి వద్ద మున్సిపల్ సాధారణ నిధులు ఒక కోటి 8 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, పంపింగ్ వెల్ 33వ డివిజన్ లో సుడా నిధులు 30 లక్షలతో, 34 వ డివిజన్ లో 53 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణపనులకు, 32వ డివిజన్ గుట్టల బజార్ లో 30 లక్షలతో, 50 లక్షలు సాధారణ నిధులతో సీసీ కాలువల నిర్మాణ పనులకు, 40వ డివిజన్ నిజాంపేటలో 66.50 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైన్ పనులకు, 55వ డివిజన్ వేణుగోపాల్ నగర్ లో 101.60 లక్షలతో సీసీ డ్రైన్స్ నిర్మాణ పనులకు, 50వ డివిజన్ రాపర్తి నగర్ బైపాస్ రోడ్డు వద్ద చౌదరి హోటల్ నుండి రైల్వే కల్వర్టు వరకు ఒక కోటి 50 లక్షలతో చేపట్టిన సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు, 15వ డివిజన్ లో 30 లక్షలతో అదనపు గదుల నిర్మాణ, మరమ్మత్తు పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. అలాగే 55వ డివిజన్ బ్యాంక్ కాలనీలో 39.40 లక్షలతో నిర్మించిన సీసీ డ్రైన్, కల్వర్టు లను, 12వ డివిజన్ లకారం ట్యాంక్ బండ్ వద్ద 49.80 లక్షలతో ఏర్పాటు చేసిన నేతాజీ పార్క్ ను, 15వ డివిజన్ అల్లిపురం లో అమృత్ నిధులు కోటి 60 లక్షలతో నిర్మించిన 9 లక్షల లీటర్ల సామర్థ్యం గల మంచినీటి వాటర్ ట్యాంక్, మున్సిపల్ నిధులు కోటి 50 లక్షలతో ఏర్పాటు చేసిన డ్రింక్ ఫ్రమ్ ట్యాప్ సరఫరాను మంత్రివర్యులు ప్రారంభించారు.అనంతరం అల్లీపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ చుట్టుపక్కల ఉన్న ప్రతి ఒక్కరికి మనకు ఉన్న అవకాశం మేరకు సేవ చేసే అవకాశం మనకు లభించిందని, దానిని గత 5 సంవత్సరాలుగా చక్కగా నిర్వహించిన కార్పోరేటర్లకు మంత్రి అభినందనలు తెలిపారు.ఖమ్మం ప్రజలు, శ్రీ రామ చంద్ర మూర్తి ఇచ్చిన అవకాశం మేరకు గత 40 సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తున్నానని, మొదట ఎన్టీఆర్ ప్రభుత్వంలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశానని, అన్ని పార్టీలలో సముచితమైన స్థానం,గౌరవం తనకు లభించిందని అన్నారు.పల్లె పల్లెకు రహదారి, మంచి నీరు విద్యా,వైద్యం సౌకర్యంతో పాటు భారీ ప్రాజెక్టులు కూడా తీసుకుని వచ్చి ఖమ్మం జిల్లా చరిత్రలో తనకు ఒక పేరు ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. దేశవ్యాప్తంగా ఖమ్మం జిల్లాకు మంచి పేరు వచ్చే విధంగా పని చేసామని అన్నారు.నేను తప్పు చేస్తే ప్రజలకు చెడు పేరు వస్తుందని ఒక యజ్ఞం చేసినట్లుగా నిష్టగా రాజకీయం చేస్తున్నానని అన్నారు. జీవితంలో తనకు ఇంతటి గౌరవం తీసుకుని వచ్చిన ప్రజలకు మనస్ఫూర్తిగా పని చేస్తున్నానని అన్నారు.

భవిష్యత్తులో ప్రతి ఒక్కరూ ఖమ్మం ప్రజల మన్నలను పొందాలని భగవంతుని కోరుకుంటూ ఐదు సంవత్సరాలు విజయ వంతంగా పదవికాలం పూర్తి చేసుకున్న కార్పొరేటర్లకు మంత్రి అభినందనలు తెలిపారు. ఖమ్మం మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ 24 గంటల పాటు నీరు వచ్చే విధంగా అల్లిపురంలో వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కారణంగా ఇక్కడ తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మించడం జరుగుతుందని అన్నారు. ఖమ్మం నగరంలో ప్రభుత్వ వైద్య కళాశాల,స్వామి నారాయణ కళాశాల,ఇస్కాన్ టెంపుల్,వెలుగుమట్ల అర్బన్ పార్క్, ఖమ్మం ఖిల్లాకు రోప్ వే నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు.

రాజకీయాలకు అతీతంగా నగర అభివృద్ధి కోసం గత 5 సంవత్సరాలుగా ఖమ్మం నగర పాలకవర్గం కృషి చేసిందని అన్నారు.అనంతరం మంత్రివర్యులు మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, డిసిహెచ్ఎస్ గంగాధర్, ఆర్డీఓ శ్రీనివాస్, మున్సిపల్ డిఈ శ్రీనివాస్, ఏఈ నవజ్యోతి, కార్పొరేటర్లు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పొన్నెకల్లు లో రైతు వారోత్సవాలు...

- పాల్గొన్న విద్యుత్ శాఖ ఏడిఈ కోక్య నాయక్..
- వ్యవసాయ శాఖ ఏడిఏ మిట్టపల్లి సతీష్...

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రైతులు రాజును చేయాలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో, ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా విద్యుత్ శాఖ మరియు వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు మండల స్థాయి అవగాహన కార్యక్రమం ఖమ్మం రూరల్ మండలంలోని పొన్నెకల్లు రైతు వేదికలో రైతు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడి ఈ కోక్య నాయక్ మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పిఎం – కుసుం స్కీం మరియు సౌర విద్యుత్ పథకానికి సంబంధించిన వివరాలను రైతులకు వివరించారు. ఈ పథకంలో భాగంగా వ్యవసాయ మరియు బంజరు భూములలో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసి ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను డిస్కంలకు విక్రయించడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని తెలియజేశారు. 0.5 మెగావాట్ల నుంచి 2 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవచ్చని, ఒక మెగావాట్ ప్లాంట్ ఏర్పాటుకు సుమారు మూడున్నర ఎకరాల భూమి అవసరమవుతుందని, రెండు మెగావాట్ల ప్లాంట్‌కు ఏడు ఎకరాల వరకు భూమి అవసరమవుతుందని వివరించారు. రైతులు స్వయంగా లేదా గ్రూపుల వారీగా (ఎఫ్‌పీఓలు మరియు సహకార సంఘాల) ద్వారా కూడా ఈ ప్రాజెక్టులను ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. విద్యుత్ సబ్ స్టేషన్‌కు ఐదు కిలోమీటర్ల పరిధిలో ఉన్న భూములను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారని చెప్పారు. ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను ఇరవై ఐదు సంవత్సరాల పాటు కొనుగోలు చేసే విధంగా పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ కుదుర్చుకుంటారని వివరించారు. సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు, బ్యాంకు రుణాల లభ్యత మరియు రైతులకు అందుబాటులో ఉన్న ఇతర సౌకర్యాలపై కూడా అవగాహన కల్పించారు.

అదేవిధంగా వ్యవసాయ పంపు సెట్లకు సౌర విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకునే విధానాలను వివరించారు. విద్యుత్ భద్రత చర్యలపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు, వినియోగదారులు విద్యుత్‌కు సంబంధించిన సమస్యల కోసం టోల్ ఫ్రీ నంబర్ 1912 అందుబాటులో ఉందని తెలియజేశారు.





### పంట అవశేషాలను కాల్చవద్దు...

వ్యవసాయ శాఖ ఏడీఏ మిట్టపల్లి సతీష్ మాట్లాడుతూ రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ పంట అవశేషాలను కాల్చవద్దని సూచించారు. అలా చేయడం వల్ల భూసారం క్షీణించడంతో పాటు అగ్ని ప్రమాదాలు సంభవించి పంట నష్టం కలిగే అవకాశం ఉందని వివరించారు. రైతులు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న వరి రకాలను మాత్రమే సాగు చేయాలని, తద్వారా కనీస మద్దతు ధర పొందవచ్చని సూచించడం జరిగింది. పచ్చిరొట్ట విత్తనాలు త్వరలో రైతులకు అందుబాటులోకి వస్తాయని, తెలంగాణ విత్తన అభివృద్ధి సంస్థ విత్తనాలను ప్రభుత్వం గుర్తించిన అధీకృత దుకాణాల ద్వారా మాత్రమే కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. అదేవిధంగా బీటీ–3 పత్తి విత్తనాల సాగుకు ప్రభుత్వం అనుమతి లేదని, వాటి విక్రయాలు మరియు కొనుగోళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు....

### వాణిజ్య పంటల వైపు రైతులు మళ్లాలి..

పాలేరు ఉద్యాన అధికారిని అపర్ణ మాట్లాడుతూ దేశంలో పెరుగుతున్న జనాభా అవసరాలను దృష్టిలో ఉంచుకొని వరి పంటలకు ప్రత్యామ్నాయంగా వాణిజ్య మరియు కూరగాయల పంటలపై దృష్టి సాధించాలని ఆమె అన్నారు. సబ్సిడీపై విత్తనాలు త్వరలోనే అందుబాటులోకి వస్తాయని విత్తనాల కోసం ఆమెను సంప్రదించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆరంపుల గ్రామ సర్పంచ్ బండి సతీష్ మండల వ్యవసాయ అధికారి జె.ఉమా నగేష్, విద్యుత్ శాఖ ఏఈలు ప్రభాకర్ రావు, విక్రమ్, వినీల తో పాటు, వ్యవసాయ విస్తరణ అధికారులు ఆదర్శ్, వంశీ, కావ్య నజ్మా, హిమబిందు మరియు రైతులు పాల్గొన్నారు.

### వంశపారంపర్య క్యాన్సర్లలకు యశోద హాస్పిటల్ హైదరాబాద్ లో

# టార్గెటెడ్ థెరపీ ,ఇమ్యునోథెరపీ వంటి చికిత్స అందుబాటులో

- **ఆంకాలజిస్ట్, హెమటో ఆంకాలజిస్ట్ డాక్టర్ హరీష్ కంచర్ల**




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సోమాజిగూడ యశోద హాస్పిటల్స్లో కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్, హెమటో ఆంకాలజిస్ట్ డాక్టర్ హరీష్ కంచర్ల మాట్లాడుతూ ఊపిరితిత్తుల క్యాన్సర్ రోగుల తీరులో మనం ఒక గణనీయమైన మార్పును చూస్తున్నాము. పొగ త్రాగ నివారు మరియు యువకులు అధిక సంఖ్యలో ఈ వ్యాధి బారిన పడుతున్నారు .జన్యుపరమైన కారకాలు ,ముఖ్యంగా వంశపారంపర్య క్యాన్సర్లలో కీలక పాత్ర పోషిస్తాయి . ఎన్.జి.ఎస్ మరియు పీసీర్ వంటి అధునాతన రోగ నిర్ధారణ పద్ధతులు , అలాగే టార్గెటెడ్ □ థెరపీ,ఇమ్యునోథెరపీ వంటి చికిత్సల రాకతో మనం ఇప్పుడు మరింత వ్యక్తిగతీకరించిన,ప్రభావవంతమైన చికిత్సా విధానాలను అందించగలుగుతున్నాము .ముఖ్యంగా సాధారణ రక్త పరీక్షల ద్వారా ముందస్తుగా స్క్రీనింగ్ చేయడం వల్ల , లక్షణాలు కనిపించక ముందే ప్రమాదంలో ఉన్న వ్యక్తులను గుర్తించవచ్చు .తద్వారా చికిత్స ఫలితాలు గణనీయంగా మెరుగుపడతాయి."అని అన్నారు . అధునాతన ఊపిరితిత్తుల క్యాన్సర్కు చికిత్సా విధానాలు సాంప్రదాయ కీమోథెరపీని దాటి అభివృద్ధి చెందాయి . నేడు టార్గెటెడ్ థెరపీ,ఇమ్యునోథెరపీ అనేవి మనుగడ రేట్లను మరియు జీవన నాణ్యతను మెరుగుపరచడం ద్వారా రోగులకు కొత్త ఆశను అందిస్తున్నాయి . టార్గెటెడ్ థెరపీ నిర్దిష్ట జన్యు ఉత్పరివర్తనాలపై దృష్టి సారిస్తుంది . అయితే ఇమ్యునోథెరపీ క్యాన్సర్ కణాలతో మరింత సమర్థవంతంగా పోరాడటానికి శరీరం యొక్క రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది . ఒకప్పుడు సాంప్రదాయ చికిత్సా పద్ధతులు పరిమితంగా ఉన్న అధునాతన దశలలో ఈ చికిత్సలు ప్రత్యేకంగా మన సోమాజిగూడ యశోద హాస్పిటల్ హైదరాబాద్ లో అందుబాటులో ఉన్నాయి అని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ఎం ఆర్ .శ్రీధర్ రావు ,నాగార్జున ,బాల కృష్ణ పాల్గొన్నారు .

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టులు, మండల ప్రముఖులు



**కారేపల్లి, మే 7, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలానికి చెందిన మాజీ ఎంపీటీసీ జిల్లా కాంగ్రెస్ నాయకులు పెద్ద బోయిన ఉమాశంకర్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. గురువారం మండల జర్నలిస్టుల బృందం మండల ప్రముఖులు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని ఉమా శంకర్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావు, జర్నలిస్టుల మిత్రులు, వైరా ఎమ్మెల్యే తనయుడు మాలోత్ విగ్నేష్ నాయక్, జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల, సింగరేణి గ్రామ సర్పంచ్ మేదరి టోనీ, మైనారిటీ నాయకులు తాజుద్దీన్, షేక్ షఫీ, షేరు, హనీఫ్, భీముడు నాయక్, ధారావత్ వినోద్ కుమార్, సొసైటీ డైరెక్టర్ దేగల ఉపేందర్, మస్కట్ల రోశయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు కేసుతో మీకేం సంబంధం

- **ఆ కేసు టీడబ్ల్యూజేఎఫ్ కు సంబంధం**
- **టీడబ్ల్యూజేఎఫ్ తో బసవపున్నయ్య,రాంచందర్ లకు సంబంధం లేదు**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**రాష్ట్ర, జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీలపై తాను హైకోర్టులో వేసిన కేసు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) యూనియన్ కే సంబంధం ఉందని, యూనియన్ నుంచి తనను ఎవరూ బహిష్కరించలేదనీ,టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక, రాష్ట్ర అధ్యక్షుడిగా తాను కోర్టు లో కేసు వేయడం జరిగిందనిఆ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య స్పష్టం చేశారు. ఈ కేసుతో తమకు సంబంధం లేదంటున్న పిల్లి రాంచందర్, బసవపున్నయ్య అనే వ్యక్తులు తమ టీడబ్ల్యూజేఎఫ్ సంఘానికే సంబంధం లేరని, వారు తమ సంఘం నాయకులు కదని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ యూనియన్ కు అక్రెడిటేషన్ కమిటీ ల్లో ప్రాతినిధ్యం ఇవ్వకపోవడం వల్ల కమిటీల్లో తమ వాయిస్ లేక చాలా మంది జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందనే ఉద్దేశంతో తాను ప్రభుత్వం పై కేసు వేశానే తప్ప, జర్నలిస్టులకు అన్యాయం చేయడం కోసం కాదని అన్నారు. తమ యూనియన్ నుంచి తొలగించబడిన వ్యక్తులు స్వప్రయోజనాలు, వారి పత్రిక ప్రయోజనాలు పొందడం కోసం ప్రభుత్వంతో కుమ్మక్కై నాపై గోబెల్ ప్రచారం చేస్తున్నారని మామిడి సోమయ్య ఖండించారు. తాను ఒక జర్నలిస్టు యూనియన్ స్థాపించి గత 20 ఏళ్ళుగా జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న నాపై కొందరు కుట్రపన్ని యూనియన్ లో లేకుండా చేయాలనుకున్నారని,కానీ నావైపు ఉన్న మెజారిటీ జర్నలిస్టులు వాళ్ళ ఆటలు సాగనీయలేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మీడియా అక్రెడిటేషన్ల జీవో 252 ప్రకారం రాష్ట్ర, జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీలలో తమ టీడబ్ల్యూజేఎఫ్ సభ్యులకు ప్రాతినిధ్యం కల్పించాలని, లేదంటే కమిటీ నిర్ణయాలు అమలు కాకుండా చూడాలని కోరుతూ తాను హైకోర్టు ఆశ్రయించడం జరిగిందని తెలిపారు. తనను టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ నుంచి బహిష్కరించినట్లు చట్టవిరుద్ధమైన ప్రకటన చేసిన బసవపున్నయ్య, పిల్లి రాంచందర్ లపై కోర్టులో కేసు వేయడం జరిగిందని, అదేవిధంగా కార్మిక శాఖలో ఫిర్యాదు కూడా చేశామని పేర్కొన్నారు. అబద్ధపు ప్రచారాలతో అసలు సమస్యను పక్కదారి పట్టిస్తున్నారని, తమ నేతృత్వంలోని టీడబ్ల్యూజేఎఫ్ కు కార్మిక శాఖ గుర్తింపు ఇచ్చిందన్న విషయం అవాస్తవమని అన్నారు.తాను కోర్టులో వేసిన కేసు పెండింగ్ లో ఉండగా కార్మిక శాఖ గుర్తింపు ఎలా ఇస్తుందని ఆయన ప్రశ్నించారు. తప్పుడు ప్రచారంతో ఇటు జర్నలిస్టులను,అటు ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు.అబద్ధపు మాయ మాటలతో అటు ప్రభుత్వాన్ని, ఇటు అధికారులను మచ్చిక చేసుకొని తమ సంఘం ద్వారా లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. టీడబ్ల్యూజేఎఫ్ పైన గానీ, సంఘం వ్యవస్థాపకుల పైన గానీ మరోసారి తప్పుడు ప్రచారం చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని మామిడి సోమయ్య హెచ్చరించారు.



## గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

- **ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డిని కోరిన బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ**
- **సిమెంట్ రోడ్లు, బోర్‌వెల్స్ మంజూరు చేయాలని వినతిపత్రం అందజేత**
- **ప్రజా ప్రతినిధుల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తాం**
- **ఎంపీ రఘురాం రెడ్డికి తెలిపిన బోనకల్ పంచాయతీ పాలకవర్గ సభ్యులు**



**బోనకల్, మే 07 (ప్రజా జ్యోతి ):**బోనకల్ గ్రామ అభివృద్ధి కోసం గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డిని కలిసి గురువారం వినతిపత్రం అందజేశారు. అభివృద్ధి పనుల కార్యక్రమంలో భాగంగా గురువారం బోనకల్ గ్రామానికి విచ్చేసిన ఎంపీనీ బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉపసర్పంచ్ బానోతు కొండ, పాలకవర్గ సభ్యులు పుష్పగుచ్ఛం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం బోనకల్ గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామ సమస్యలను వివరించి, అత్యవసరంగా చేపట్టాల్సిన పనులపై దృష్టి సారించాలని కోరారు. గ్రామంలోని పలు వార్డుల్లో రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. ముఖ్యంగా 20 లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. అలాగే గ్రామంలో తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని కొత్త బోర్‌వెల్స్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రజల అవసరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని సర్పంచ్ బానోతు జ్యోతి , ఉపసర్పంచ్ బానోతు కొండ దంపతులు తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం ప్రజాప్రతినిధుల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఎంపీకి తెలియజేశారు .ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పోటు వెంకటేశ్వర్లు, షేక్ మేరా సాహెబ్, జరుపుల లావణ్య, తాళ్లూరి జ్యోతి, షేక్ నౌషిన్, ఉప్పర శ్రీను, మరిదు శేషు, నాయకులు జరుపల శివకృష్ణ, షేక్ బాజీ, బండి వెంకటేశ్వర్లు గ్రామ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రేపు ఆంజనేయస్వామి ఆలయంలో నూతన జీవ ధ్వజ ప్రతిష్ట మహోత్సవం



**కారేపల్లి, మే 07, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని లింగం బంజర గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం నూతన జీవద్వజ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వ కమిటీ సభ్యులు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో జీవద్వజ స్తంభం, నూతనంగా నిర్మాణం చేసిన గంగమ్మ తల్లి ఆలయంలో ప్రతిష్ఠించనున్న గంగమ్మ తల్లి విగ్రహలను లింగం బంజర, రామలింగాలపల్లి గ్రామాలలో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి ముందుకొచ్చిన ధ్వజ స్తంభం, గంగమ్మ తల్లి విగ్రహాలకు వాహనాల ముందు బిందెలతో నీళ్లు పోసి పసుపు కుంకుమలు చల్లి కొబ్బరికాయలు కొట్టి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం ప్రతిష్ట కార్యక్రమం రోజు ఉదయం ఏడు గంటలకు గణపతి పూజ కర్మణా పుణ్య వాచనములు, 8 గంటల 40 నిమిషాలకు యంత్ర, విగ్రహం ప్రతిష్ట 11 గంటలకు పూర్ణాహుతి మండవ ఉద్వాసనలు, ఆశీర్వచనములతో కార్యక్రమాలు ముగుస్తాయని అనంతరం ఆదరణ భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేస్తారని తెలిపారు. విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం ఆలయ ప్రాంగణంలో మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమాలకు విశేషంగా హాజరై తీర్థప్రసాదాలను స్వీకరించి అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు . ఈ కార్యక్రమాలన్నీ అర్చకులు అచ్యుత రామారావు శర్మ నేతృత్వంలో జరుగుతున్నాయని తెలిపారు.

## కమ్మ కార్పొరేషన్ వైస్ చైర్మన్‌గా పరుచూరి మురళి నియామకం



**బోనకల్, మే 7 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం తాజాగా ప్రకటించిన 17 నామినేటెడ్ పోస్టుల లో భాగంగా కమ్మ కార్పొరేషన్ వైస్ చైర్మన్‌గా మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన పరుచూరి మురళి నియమితులయ్యారు. ఈ సందర్భంగా బోనకల్ మండలానికి చెందిన ప్రముఖ నాయకుడు ఏనుగు జనార్ధన్ మురళిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ నియామకం పట్ల మండలంలోని పలు నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు. మురళి ఈ పదవిలో బాధ్యతలు చేపట్టి సమాజానికి, ముఖ్యంగా కమ్మ సామాజిక వర్గానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.అదేవిధంగా స్థానిక ప్రజలు కూడా మురళి నియామకాన్ని స్వాగతిస్తూ, ఆయన నాయకత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## తాగునీటి సమస్యకు పరిష్కారం

- తాగునీటి నివారణకు బోర్వెల్ పంపు ఏర్పాటు చేసిన సర్పంచ్ బానోతు జ్యోతి కొండ



**బోనకల్, మే 07(ప్రజా జ్యోతి ):** బోనకల్ గ్రామంలోని పదో వార్డులో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి , ఉప సర్పంచ్ బానోతు కొండ గురువారం ప్రత్యేక చర్యలు చేపట్టారు. వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని కొత్త బోర్వెల్ పంపును ఏర్పాటు చేయించి ప్రజలకు ఉపశమనం కల్పించారు. స్థానిక ప్రజల నుంచి వచ్చిన వినతులను వెంటనే స్వీకరించిన సర్పంచ్ జ్యోతి కొండ దంపతులు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బోర్వెల్ పంపు పనులను పూర్తి చేయించారు. దీంతో 10వ వార్డు ప్రజలకు తాగునీటి సరఫరా మెరుగుపడనుంది.ఈ సందర్భంగా సర్పంచ్ జ్యోతి , ఉప సర్పంచ్ కొండ మాట్లాడుతూ ... గ్రామంలో ఎక్కడా మంచినీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని చెప్పారు. **సర్పంచ్ జ్యోతి కొండ దంపతులకు ధన్యవాదాలు : 10వ వార్డు మెంబర్ తాళ్లూరి జ్యోతి** మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకున్నందుకు సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ దంపతులకు 10వ వార్డ్ మెంబర్ తాళ్లూరి జ్యోతి ధన్యవాదాలు తెలిపారు. బోనకల్ గ్రామంలోని పదో వార్డులో నెలకొన్న మంచినీటి ఎద్దడిని నివారిస్తూ బోర్వెల్ పంపు ఏర్పాటు చేయించిన గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండకు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పదో వార్డు సభ్యురాలు తాళ్లూరు జ్యోతి మాట్లాడుతూ.. ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను వెంటనే గుర్తించి పరిష్కారం చూపిన సర్పంచ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో గ్రామపంచాయతీ చురుకుగా పనిచేస్తోందని పాలకవర్గ సభ్యురాలు తాళ్లూరి జ్యోతి పేర్కొన్నారు.స్థానిక ప్రజలు కూడా మంచినీటి సమస్య పరిష్కారంతో ఆనందం వ్యక్తం చేస్తూ గ్రామ పంచాయతీ పాలకవర్గానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో.. పంచాయతీ వార్డు సభ్యులు జర్పులా లావణ్య, షేక్ మీరా సాహెబ్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గుగులోతు నాగేశ్వరరావు, జర్పులా శివకృష్ణ, షేక్ బాజీ, ముడావత్ శివ సాయి, బాదావత్ వెంకటేశ్వర్లు, భూక్యా జాను పాల్గొన్నారు.

## నేలకొండపల్లి సోసైటీ అధ్యక్షుడుగా మైశా శంకర్

- శంకర్ కు మద్దతు గా డీసీవో ను కలిసిన 10 మంది డైరెక్టర్లు.
- నేడు బాధ్యతలు స్వీకరించనున్న మైశా శంకర్.



**నేలకొండపల్లి, మే 7ప్రజా జ్యోతి :**నేలకొండపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన అధ్యక్షుడు గా డైరెక్టర్ మైశా శంకర్ ను నియమించాలని డైరెక్టర్లు మద్దతు ప్రకటించారు. గురువారం డీసీవో ను 10 మంది సోసైటీ డైరెక్టర్లు కలిసి శంకర్ ను అధ్యక్షుడు ను చేయాలని కోరుతూ మద్దతు తెలిపారు. గతంలో సోసైటీ అధ్యక్షుడు గా పని చేసిన సైదా రెడ్డి సర్పంచ్గా ఎన్నిక కావటంతో సోసైటీ అధ్యక్ష పదవీ కి రాజీనామా చేశారు. పాలకవర్గాలు రద్దై... నూతన పాలకవర్గాలు వచ్చే వరకు గతంలో ఉన్న పాలకవర్గాలనే . కొనసాగించాలని సహకార శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు 'నేలకొండపల్లి సోసైటీ డైరెక్టర్లు గురువారం సమావేశమైయ్యారు. వారిలో డైరెక్టర్ మైశా శంకర్ కు అధ్యక్ష పదవి అవకాశం కల్పించాలని డైరెక్టర్లు "ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అనంతరం డీసీవో ను కలిసి పరిస్థితి ని వివరించారు. కాగా డీసీవో డైరెక్టర్ల ను విడివిడిగా అభిప్రాయాలను సేకరించారు. మొత్త 10 మంది డైరెక్లర్లు ఏకాభిప్రాయం ను తెలిపారు. నేలకొండపల్లి సోసైటీ అధ్యక్షుడు గా మైశా శంకర్ ను ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. శుక్రవారం సోసైటీ అధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరించనున్నట్లు శంకర్ తెలిపారు. తన నియామకంకు సహకరించిన మంత్రి శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్ల కు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇది ఇలా ఉండగా...సోసైటీ ఉపాధ్యాక్షుడు ఎంపిక కు షోటీ తీవ్రంగా ఉండటంతో ఎంపిక ప్రక్రియ ను తాత్కాలికంగా నిలిపివేశారు.

## రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- సోలార్ విద్యుత్ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.
- సబ్సిడీపై ఇచ్చే యంత్ర పరికరాలను రైతులు వినియోగించుకోవాలి.
- విద్యుత్ శాఖ ఏఈ వెంకటేశ్వర్లు.
- ఏవో బట్టు అశోక్ కుమార్.





**కారేపల్లి, మే7,ప్రజా జ్యోతి:** రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం అని ఆదిశగా విద్యుత్ శాఖ పనిచేస్తుందని విద్యుత్ శాఖ సింగరేణి మండల ఏఈ సిహెచ్ వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని రొట్టమాకురేవు రైతు వేదికలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సభలో ఏఈ, ఏవోలు మాట్లాడుతూ సోలార్ విద్యుత్ పథకాల పై రైతులు అవగాహన పెంచుకుని ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ సమస్యలను 1912 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. గృహజ్యోతి పథకం తో పాటు ప్రభుత్వ విద్యా సంస్థలు, అంగన్వాడీ కేంద్రాలకు ఉచిత విద్యుత్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా కోసం ఇంటర్ లింకింగ్ లైన్లతో విద్యుత్ శాఖ పనిచేస్తుందని చెప్పారు. పొలం బాట కార్యక్రమంలో భాగంగా విద్యుత్ అధికారులు నేరుగా రైతుల పొలాలకు వెళ్లి వారి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. వినియోగదారులకు మరింత చేరువై వారి సమస్యలను పరిష్కరించడం కోసం విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం అందుబాటులో ఉందని వివరించారు. వ్యవసాయ సర్వీసుల మంజూరు ప్రక్రియ వేగవంతం చేయడంతో పాటు ఉచిత ట్రాన్స్ఫర్మర్ల రవాణా కూడా విద్యుత్ శాఖ చేస్తుందని తెలిపారు . అటవీ ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయాలను నివారించడానికి డిపార్ట్మెంట్ కవర్డ్ కండక్టర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ శాఖ సేవలను రైతులు, విద్యుత్ వినియోగ దారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు సబ్సిడీపై సోలార్ విద్యుత్తు ప్లేట్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందిస్తున్నాయి ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని వారు వాడుకోగా మిగిలిన విద్యుత్తును ప్రభుత్వానికి అమ్ముకునే అవకాశం ఉన్నది రైతులు ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని వారు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై యంత్ర పరికరాలను అందిస్తుంది. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని యంత్ర పరికారాల ద్వారా పంటలు అధికంగా పండించి రైతులు అభివృద్ధి చెందాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మోతి వీరస్వామి, మత్యనాయక్, ఈసాల వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, ఎలక్ట్రికల్ సబ్ ఇంజనీర్ ప్రీతీ, ఫోర్ మెన్ జె.లక్ష్మీనారాయణ, లైన్ ఇన్స్పెక్టర్లు నాగేశ్వరరావు, జి. రమేష్ బాబు, లైన్మెన్లు వెంకటేశ్వర్లు, మోహ న్, రషీదు, నాగేశ్వరరావు, శ్రీనివాస్, మురళి, మంగయ్య, శ్రావణ్, ఏఈ వోలు నరేష్, మున్ని, చంద్రకళ, ప్రమీ ల గ్రామపంచాయతీ సెక్రటరీ వీసం రవికుమార్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పంటల అవశేషాలను కాల్చవద్దు

- అగ్ని ప్రమాదాల నివారణకు రైతులు సహకరించాలి
- పర్యావరణాన్ని కాపాడే విధంగా సహకరించాలి
- రైతులకు అవగాహన కలిగించే దిశగా పోలీస్ శాఖ చర్యలు చేపడుతుంది
- మధిర రూరల్ సీఐ దొంగరి మధు



**బోనకల్, మే 7(ప్రజా జ్యోతి):** రైతులు పంటల అవశేషాలను కాల్చవద్దని, తద్వారా మంటలు విస్తరించి ప్రమాదాలకు పంటలు నష్టాలకు దారి తీసే అవకాశం ఉందని, అగ్ని ప్రమాదాల నివారణకు రైతులు సహకరించాలని మధిర రూరల్ సిఐ దొంగరి మధు రైతులను కోరారు. గురువారం తన కార్యాలయంలో బోనకల్ మధిర రూరల్ పోలీస్ స్టేషన్ల ఎస్హెచ్ఓ లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు పంటలు కోతలు అయిపోయిన తర్వాత మిగిలిన అవశేషాలను కాల్చేందుకు ఎక్కువగా ప్రయత్నిస్తుంటారు అని అన్నారు. దీనివలన సమీప పొలాలలోని పంటలకు మంటలు విస్తరించే అవకాశం ఉందని అన్నారు. ఈ క్రమంలోనే విద్యుత్ లైన్లు దెబ్బతినే ప్ర మాదం ఉందని, పశువులకు కూడా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని సీఐ మధు తెలిపారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల పర్యావరణానికి, భూసారానికి, రైతుల ఆర్థిక పరిస్థితికి తీవ్ర నష్టం కలుగుతుందని తెలిపారు. సర్కిల్ పరిధిలో మొక్కజొన్న పంట కోత అనంతరం పంట అవశేషాలను విస్తృతంగా కాల్చు తున్న ఘటనలు తరచుగా వెలుగుచూస్తున్నాయని అన్నారు. పంట అవశేషాలను కాల్చినప్పుడు కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డయాక్సైడ్, నైట్రో జన్ డయాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్ వంటి హానికర వాయువులు విడుదలై గాలి కాలుష్యం పెరుగుతుందని, దీని వల్ల ప్రజల్లో శ్వాసకోశ సమస్యలు పెరిగే ప్రమాదం ఉందన్నారు. అలాగే, దహనం వల్ల నేలలోని సేంద్రి య కర్బనం, నత్రజని, ఫాస్ఫరస్, పొటాష్‌వంటి కీలక పోషకాలు నశించి భూసారం తగ్గిపో తుందని, దీని ఫలితంగా రైతులు అధికంగా రసాయన ఎరువులపై ఆధార పడాల్సి రావడంతో ఖర్చులు పెరిగి, దిగుబడి తగ్గుతుందని చెప్పారు. రైతులు పర్యావరణాన్ని కాపాడే విధంగావ్యవహరించి, పంట అవశేషాలను కాల్చకుండా రోటవేటర్ ద్వారా నేలలో కలియదున్నడం, కంపోస్ట్ లేదా వర్మీ కంపోస్ట్ తయారు చేయడం, పశు గ్రాసంగా వినియోగించడం, మల్చింగ్ పద్ధతులు అనుస రించడం వంటి ప్రత్యామ్నా యాలను అవలంబించాలని ఆయన రైతులను కోరారు. పంటల అవశేషాలను కాల్చే చర్యలను నిలువరించేందుకు రైతులకు అవగాహన కల్పించే దిశగా పోలీస్ శాఖ ద్వారా చర్యలు చేపడుతున్నామని సీఐ మధు తెలిపారు.

## నేడు దేవాలయ షాపుల, టెంటు సామాను సప్లై, కొబ్బరి చిప్పలు పోగు చేసుకొనుటకు బహిరంగ వేలం

- పర్సా పట్టాభి రామారావు.
- కె వేణుగోపాలచార్యులు.



**కారేపల్లి, మే 07, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం ఉసిరికాయల పల్లి పంచాయతీ పరిధిలో గల కోట మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో గల దుకాణాల సముదాయానికి, టెంటు సామాను సప్లై చేసుకొనుటకు, కొబ్బరి చిప్పలు పోగు చేసుకొనుటకు సంబంధించి మే 8 తేదీ శుక్రవారం నాడు ఆలయ ప్రాంగణంలో సంవత్సరం పాటు షాపుల నిర్వహణకై బహిరంగ వేలం నిర్వహించబడుతుందని దేవాదాయ శాఖ ఈవో కె.వేణుగోపాలచార్యులు, ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ పర్ష పట్టాభి రామారావు లు అన్నారు. కోట మైసమ్మ దేవాలయం ప్రాంగణంలో గురువారం వారు మాట్లాడుతూ టెంటు సామాన్లు సప్లై చేసుకొనుటకు, కొబ్బరి చిప్పలు పోగు చేసుకొనుటకు 01-06-2026 తేదీ నుంచి31-05-2027వరకు ఒక సంవత్సరం పాటు లీజునకు,షాపుల లీజు 01-05-2026 తేదీ 30-04-2027 వరకు ఒక సంవత్సరం వరకు ఇవ్వనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి ఈనెల 8 తారీకు శుక్రవారం మధ్యాహ్నం 2-00 లకు బహిరంగ వేలంపాట దేవస్థాన ప్రాంగణంలో నిర్వహించబడును. ఆసక్తిగల వారు డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొనాలని కోరారు.ఈ బహిరంగ వేలం దేవాదాయ ధర్మదాయ శాఖ చట్టం 30/87 ప్రకారం కమిషనర్, దేవాదాయ శాఖ, హైద్రాబాద్ ఆమోదపు ఉత్తర్వులు లోబడి నిర్వహిస్తారన్నారు.ఈ వేలం పాటలో పాల్గొనువారు ముందుగా డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనవలసి ఉంటుందన్నారు. షాపు నెం.1,2,3,4,5,6 మరియు 7 షాపులను నెల కిరాయికి బహిరంగ వేలంపాట ద్వారా ఇస్తారన్నారు. పై షాపులకు లైసెన్స్ కాలపరిమిది 12 నెలలు మాత్రమే. ఉంటుందని తెలిపారు.షాపు కిరాయి 12 నెలలకు అయ్యే మొత్తం సొమ్ములో డిపాజిట్ నగదు పోను మిగిలిన నగదు వేలంపాట ముగిసిన వెంటనే చెల్లించి తగు రశీదు పొందవలయును. లేనియెడల పాట రద్దుపరిచి హెచ్చు పాటాదారుడు అప్పటివరకు కట్టిన పైకం దేవస్థానం నిధులకు జమకట్టి తిరిగి వేలంపాట నిర్వహిస్తామన్నారు. హెచ్చు పాటదారులు తమ సొంత ఖర్చులతో రూ॥100/- నాన్ జ్యూడిషియల్ స్టాంప్ పేపర్ పై లీజ్ డీడ్ అగ్రిమెంట్ వ్రాసి రిజిస్ట్రేషన్ చేయవలెను. ఇద్దరు సాక్షి సంతకములు విధిగా చేయవలెనని అన్నారు. పాట పాడదలుచుకున్నవారు దేవాదాయ శాఖ నియమనిబంధనలకు లోబడి పాడుకోవాలని, పాటలో పాల్గొనే వారు ఏదైనా ప్రభుత్వం వారు మంజూరు చేసిన గుర్తింపు ధ్రువీకరణ కార్డును వెంట తీసుకొని రావాలని వారు పేర్కొన్నారు.

# రైల్వే ఉద్యోగాలలో 2% కోతలకు వ్యతిరేకంగా ఏఐవైఎఫ్ పోస్ట్‌కార్డు ఉద్యమం

- ప్రధాని అండ్ రైల్వే మంత్రికి వేలాది పోస్టు కార్డులు పంపడం జరిగింది
- ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి నాన బాల రామకృష్ణ ఆగ్రహం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఖమ్మం జాతీయ సమితి పిలుపులో భాగంగా రైల్వే శాఖలో ఖాళీలను భర్తీ చేయాలని, ఆర్ ఆర్ బి ఫలితాలను వెంటనే విడుదల చేసి నియామకాలు చేపట్టాలని, 2% కోతను వ్యతిరేకిస్తూ పోస్టల్ ఉద్యమం ద్వారా మోడీ నిరుద్యోగ వ్యతిరేక విధానాలను విద్యార్థి యువకులకు తెలియజేసే విధంగా కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లా కేంద్రంలో గల శ్రీనివాస థియేటర్ ఎదురుగా పోస్ట్ ఆఫీస్ వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ మాట్లాడుతూ భారత దేశంలో కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ నిరుద్యోగులకు తీరని అన్యాయం చేస్తుంది ఎలక్షన్ సమయంలో ఓటు బ్యాంకు మాత్రమే ఉపయోగించుకొని తరువాత పేపరు ప్రకటనలకే పరిమితం అవుతూ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో వైఫల్యం చెందింది ఇదే సమయంలో ఈ మధ్య కాలంలోభారత రైల్వేలో 2% ఉద్యోగాల కోత సుమారు 70000 పోస్టులు నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తూ,ఇప్పటికే ఉన్న మూడు లక్షల ఖాళీలను భర్తీ చేయాలని,పెండింగ్‌లో ఉన్న ఆర్ఆర్ బీ పరీక్షల ఫలితాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ సందర్భంగా దేశ ప్రధాని మరియు రైల్వే మంత్రికి 500 పోస్టుకార్డులు పంపించారు.ఈ పోస్టుకార్డుల ద్వారా రైల్వే ఉద్యోగాలపై కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తూ యువత తమ ఆందోళనను వ్యక్తం చేశారు.భారత రైల్వేలో మొత్తం 14,80,455 పోస్టులు ఉండగా ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బంది సుమారు 10 లక్షలే ఉన్నారని తెలిపారు. దాదాపు 3 నుండి 4 లక్షల వరకు ఖాళీలు ఉన్నాయని,అలాంటి పరిస్థితిలో రైల్వే బోర్డు తీసుకున్న 2% ఉద్యోగాల కోత 29,608 పోస్టులు నిర్ణయం పూర్తిగా అన్యాయమని అన్నారు.ఇప్పటికే లక్షల సంఖ్యలో ఖాళీలు ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయకుండా, మరోవైపు ఉద్యోగాలను తగ్గించడం యువత భవిష్యత్తుపై నేరుగా దాడి అని ఏఐవైఎఫ్ విమర్శించింది. ఖాళీలు ఉన్నప్పుడు నియామకాలు ఎందుకు చేపట్టడం లేదు ఆర్ ఆర్ బి పరీక్షల ఫలితాలు ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయి.ఉద్యోగాలను పెంచాల్సింది పోయి ఎందుకు తగ్గిస్తున్నారు. ఇది సంస్కరణనా లేక ఉద్యోగాల నిర్మూలననా? అని ప్రశ్నించారు.ఈ నేపథ్యంలో ఏఐవైఎఫ్ డిమాండ్లురైల్వేలోని అన్ని ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి 2% ఉద్యోగాల కోత నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేయాలి ఆర్ ఆర్ బి పరీక్షల ఫలితాలను వెంటనే విడుదల చేయాలియువతకు శాశ్వత ఉపాధి అవకాశాలు కల్పించాలిఈ యువజన వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించకపోతే దేశవ్యాప్తంగా భారీ స్థాయి ఉద్యమాలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చింతల రమేష్, రెడ్ స్టార్ మధు,మాలోత్ శివ ,శ్రీనివాస్, విజయ్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతులు వద్ద తూకాలు వేసి నెలరోజులు గడుస్తున్న పట్టించుకోని అధికారులు



**చింతకాని మే7 ప్రజాజ్యోతి :**మధిర నియోజకవర్గంలో చింతకాని మండల పరిధిలో తిర్లాపురం గ్రామంలోని రైతులు వద్ద ఉన్న మొక్కజొన్నలు తూకాలు వేసి 30 రోజులు గడుస్తున్న పట్టించుకునే నాధుడే లేడు,ఎకరానికి 30-40 వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టిన రైతులకు ఆశించిన లాభాలు రాకపోగా, నష్టాలు వస్తున్నాయి. మార్కెట్‌లో క్వింటాల్‌కు రూ.2,400 మద్దతు ధర ఉండగా, రైతులు కేవలం రూ. 1,400 – రూ.1,600కే దళారులకి అమ్ముకోవాల్సి పరిస్థితి ఏర్పడింది.ఎగుమతులు లేక తమ పండించిన పంటకు ఎవరు నిప్పు అంటిస్తారో తెలియక రైతు ధీమాలో ఉన్నాడు.రైతులు నిద్ర లేకుండాపడిగాపులు కాస్తూ నిత్యం తమ పంటను కాపులాగా రైతు ఉంటున్నాడు.తిర్లాపురం మొక్కజొన్న రైతులు నాగులవంచ సొసైటీలో ఈ విషయం గురించి సమాచారం ఇచ్చిన పట్టించుకునే నాధుడే లేడు,రైతుల పట్ల, ఈ గ్రామం పట్ల,కనికరము లేకుండా తాను అనుగుణంగా ఉన్న వాళ్లకే లారీలు పంపించడం జరుగుతున్నానే రైతుల ఆవేదన వెళ్ళబోచ్చుతున్నారు.వెంటనే స్పందించి, లారీలు త్వరగా పంపించాలని తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు తెలియజేశారు.

## రైతు వేదిక నందు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



**చింతకాని మే7 ప్రజాజ్యోతి ప్రతినిధి షేక్ సైదులు:**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్యుత్ శాఖకు సంబంధించి వ్యవసాయ క్షేత్రాలు సౌర విద్యుత్ కేంద్రాలు అనే కార్యక్రమంలో భాగంగా చింతకాని మండలంలోని నాగులవంచ రైతు వేదిక లో కార్యక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడుతూ సోలార్ ప్రాజెక్టు వలన రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని రైతులు సద్దిన పని చేసుకోవాలని తెలిపారు. అనంతరం ఖమ్మం విద్యుత్ శాఖ ఎస్సీ ఇనుగుర్తి శ్రీనివాస చారి రైతులకు విద్యుత్ శాఖకు సంబంధించి పలు విషయాలపై విషయదీకరించడం జరిగినది. అందులో సౌర విద్యుత్ పై వినియోగదారులకు అవగాహన మరియు ప్రభుత్వం అందించే వివిధ పథకాలు అయినటువంటి గృహజ్యోతి, పీఎం కుసుమ,పీఎం సూర్య ఘర్ ,మరియు విద్యుత్ శాఖకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి వినియోగదారులకు విశదీకరించారు.ఈ కార్యక్రమంలో నాగులవంచ ఉపసర్పంచ్ అంబటి శరత్, రైల్వే కాలనీ ఉప సర్పంచ్ బండి రామ కృష్ణ,చింతకాని మండల వ్యవసాయ అధికారి మానస,విద్యుత్ శాఖ ఏఈ చావా శ్రీధర్, ఏఇఓ కళ్యాణీ విద్యుత్ సిబ్బంది రమేష్ బాబు, అశోక్,రైతులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతుల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన చైర్మన్, డైరెక్టర్లు



**చింతకాని మే 07ప్రజాజ్యోతి ప్రతినిధి షేక్ సైదులు:**చింతకాని సహకార సంఘ చైర్మన్ కొండపల్లి శేఖర్ రెడ్డి మరియు చింతకాని సర్పంచ్ మరియు డైరెక్టర్ కిలారు మనోహర్ బాబు. చింతకాని మండలంలో గత కొన్ని రోజుల నుండి మొక్కజొన్నలు కాటాలు వేసి లారీలు రాక ఇబ్బంది పడుతున్న రైతులను దృష్టిలో ఉంచుకొని ఈరోజు ఖమ్మం కలెక్టరేట్ లో కలెక్టర్ ను కలిసి మొక్కజొన్నరైతులు పడుతున్న ఇబ్బందులను కలెక్టర్ కు వివరించడం జరిగింది. అదేవిధంగా మండలంలో అకస్మాత్తుగా అగ్నికి ఆహుతి అయిన పంటల రైతులను ఆదుకోవాలని కోరడం జరిగింది.వెంటనే స్పందించిన కలెక్టర్ గత కొన్ని రోజుల నుంచి వీటిపై దృష్టి సారిస్తున్నాం చింతకాని మండలం వరకు ప్రత్యేక దృష్టి సారించి ప్రతిరోజు 25 లారీలు మండలానికి పంపిస్తామని రైతులు ఎవరు అద్రైర్యపడవద్దని సాధ్యమైనంత తొరగా కాట విసిన ప్రతి గింజ ను గోడమ్ కు తరలిస్తాం అని హామీ ఇవ్వడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో చింతకాని సహకార సంఘ చైర్మన్ కొండపల్లి శేఖర్ రెడ్డి, చింతకాని సర్పంచ్ మరియు డైరెక్టర్ కిలారు మనోహర్ బాబు పిఎసిఎస్ సీఈఓ శ్రీనివాసరావు డైరెక్టర్ కొల్లి గోవిందరావు,రాఘవాపురం, రైతులు పాల్గొనడం జరిగింది

## సుడా చైర్మన్ కి శుభాకాంక్షలు తెలియజేసిన మండల కాంగ్రెస్ నాయకులు

**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** ఖమ్మం కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్ ఇటీవల సుడా చైర్మన్ గా నియమితులైన ఈ సందర్భంగా ఆయనకీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన మధిర మార్కెట్ యార్డ్ చైర్మన్ బండారు నరసింహారావు. జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి. జిల్లా సెక్రెటరీ యన్నం లక్ష్మి జిల్లా పార్టీ కార్యదర్శి సగ్గుర్తి వెంకటనారాయణ. మండల పార్టీ సీనియర్ నాయకులు అనుమోలు వెంకట కృష్ణారావు. బొగ్గుల గోవర్ధన రెడ్డి. సముద్రాల పురుషోత్తం. మండల కిసాన్ సెల్ అధ్యక్షులు తలప రెడ్డి నాగిరెడ్డి మండల మైనార్టీ అధ్యక్షులు షేక్ బాషా సర్పంచ్ సగ్గుర్తి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులుపంటల అవశేషాలను కాల్చవద్దు

- అగ్ని ప్రమాదాల నివారణకు రైతులు సహకరించాలి
- మధిర రూరల్ సీఐ డీ. మధు



**మధిర ప్రజా జ్యోతి**

రైతులు పంటల అవశేషాలను కాల్చడం ద్వారా మంటలు విస్తరించి ప్రమాదాలకు పంటలు నష్టాలకు దారి తీసే అవకాశం ఉందని, అగ్ని ప్రమాదాల నివారణకు రైతులు సహకరించాలని మధిర రూరల్ సిఐ మధు రైతులను కోరారు. గురువారం తన కార్యాలయంలో బోనకల్ మధిర రూరల్ పోలీస్ స్టేషన్ల ఎస్హెచ్ఓలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు పంటలు కోతలు అయిపోయిన తర్వాత మిగిలిన అవశేషాలను కాల్చేందుకు ఎక్కువగా ప్రయత్నిస్తుంటారు అని అన్నారు. దీనివలన సమీప పొలాలలోని పంటలకు మంటలు విస్తరించే అవకాశం ఉందని అన్నారు. ఈ క్రమంలోనే విద్యుత్ లైన్లు దెబ్బతినే ప్రమాదం ఉందని, పశువులకు కూడా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని సీఐ మధు తెలిపారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల పర్యావరణానికి, భూసారానికి, రైతుల ఆర్థిక పరిస్థితికి తీవ్ర నష్టం కలుగుతుందని తెలిపారు. సర్కిల్ పరిధిలో మొక్కజొన్న పంట కోత అనంతరం పంట అవశేషాలను విస్తృతంగా కాల్చు తున్న ఘటనలు తరచుగా వెలుగుచూస్తున్నాయని అన్నారు. పంట అవశేషాలను కాల్చినప్పుడు కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డయాక్సైడ్, నైట్రో జన్ డయాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్ వంటి హానికర వాయువులు విడుదలై గాలి కాలుష్యం పెరుగుతుందని, దీని వల్ల ప్రజల్లో శ్వాసకోశ సమస్యలు పెరిగే ప్రమాదం ఉందన్నారు. అలాగే, దహనం వల్ల నేలలోని సేంద్రి య కర్బనం, నత్రజని, ఫాస్ఫరస్, పొటాష్ వంటి కీలక పోషకాలు నశించి భూసారం తగ్గిపో తుందని, దీని ఫలితంగా రైతులు అధికంగా రసాయన ఎరువులపై ఆధార పడాల్సి రావడంతో ఖర్చులు పెరిగి, దిగుబడి తగ్గుతుందని చెప్పారు. రైతులు పర్యావరణాన్ని కాపాడే విధంగావ్యవహరించి, పంట అవశేషాలను కాల్చకుండా రోటవేటర్ ద్వారా నేలలో కలియదున్నడం, కంపోస్ట్ లేదా వర్మీ కంపోస్ట్ తయారు చేయడం, పశుగ్రాసంగా వినియోగించడం, మల్చింగ్ పద్ధ తులు అనుస రించడం వంటి ప్రత్యామ్నా యాలను అవలంబించాలని ఆయన రైతులను కోరారు. పంటల అవశేషాలను కాల్చే చర్యలను నిలువరించేందుకు రైతులకు అవగాహన కల్పించే దిశగా పోలీస్ శాఖ ద్వారా చర్యలు చేపడుతున్నామని సీఐ తెలిపారు.

## నాగులవంచ గ్రామంలో బ్యాంకు అధికారుల ఆధ్వర్యంలో ఈకెవైసీ అప్డేట్ నిర్వహణ



**చింతకాని మే07 ప్రజాజ్యోతి ప్రతినిధి షేక్ సైదులు:** మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ శాఖ నందు ఉన్నా ఖాతాదారులకు ఈ కేవైసీ అప్డేట్ కానీ వారికి నాగులవంచ గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఖాతాదారుల ఆధార్ కార్డ్,పాన్ కార్డు, ఫోటో, బ్యాంక్ అధికారులకు ఇచ్చి ఉదయం నుండి సాయంత్రం వరకు సుమారు 500 ఖాతాదారులవి కేవైసీని బ్యాంక్ సిబ్బంది అప్డేట్ చేసారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ నాగప్రసాద్,అకౌంటెంట్ రామ కృష్ణ, బ్యాంకు సిబ్బంది లింగయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్లో పాల్గొన్న డి సి సి జనరల్ సెక్రెటరీ పులిబండ్ల చిట్టిబాబు





**మధిర ప్రజాజ్యోతి** ఖమ్మంలో డిసి సి ఆఫీస్ లో గురువారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమానికి మధిర నియోజకవర్గానికి ప్రజా దర్బార్ బాధ్యతలు పులిబండ్ల చిట్టిబాబు స్వీకరించారు. డిసిసి అధికార ప్రతినిధి వెంక నర్సయ్య తో కలిసి చిట్టిబాబు ప్రజా సమస్యల మీద వచ్చిన ప్రజల వద్ద అప్లికేషన్స్ స్వీకరించారు ఇదే సందర్భంలో మాజీ డిసిసి అధ్యక్షుడు పూవ్వాడ దుర్గా ప్రసాద్ హుడా చైర్మన్ చైర్మన్గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు

## సొంతింటి కలలను నెరవేర్చే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

- సర్పంచ్ వేమిరెడ్డి పరమేశ్వరి





**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** సొంతిల్లు పేదవారికి ఒక కలలాంటిదని అలాంటి కలలను నెరవేర్చేది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని రామన్నపాలెం సర్పంచ్ వేమిరెడ్డి పరమేశ్వరి అన్నారు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం లో భాగంగా మండల పరిధిలోని రామన్నపాలెం గ్రామంలో మొదటి వార్డ్ సభ్యులు మదుపల్లి ప్రసాద్ (చక్రి) కళావతి మడపల్లి జాన్ కోటి మరియమ్మ గార్ల నూతన గృహాన్ని సర్పంచ్ వేమిరెడ్డి పరమేశ్వరి గురువారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన పోరాడే ప్రభుత్వమని మనిషికి కావలసిన కనీస అవసరాల కల్పనలో ఈ ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని ఆమె అన్నారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నందిగం ప్రభాకర్ రావు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తల్లపురెడ్డి బాలాజీ రెడ్డి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి బొబ్బిళ్ళ పాటి బాబురావు జిల్లెల్ల చిన్న వెంకటరామిరెడ్డి కొండూరు కృష్ణమూర్తి మల్లాది ప్రభుదాస్ సత్యవతి సరళ మడిపల్లి బాబు సీనియర్ జర్నలిస్ట్ వేల్పుల పాపారావు వేల్పుల సురేష్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వమే రైతులను ఆర్థికంగా ముంచుతుంది

- మొక్కజొన్న కొను గోలు పై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు
- వ్యసాయ శాఖ ఏడిఏ ను నిలదీసిన రైతు సంఘం నాయకులు
- మండుటెండల్లో రైతులు తీవ్ర అవస్థలు
- సమాధానం చెప్పలేక పోయినా ఏడిఏ విజయ్ చంద్ర
- రైతు సంఘం ధర్నాతో ఉక్కిరిబిక్కిరైనా అధికారులు
- తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు
- మార్క్ఫెడ్ డిఎం హామీతో ఆందోళన విరమణ



**బోనకల్, మే 7 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వమే రైతులను ఆర్థికంగా ముంచుతుందని,రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ నష్టపరుస్తుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మదుపల్లి గోపాలరావు, రైతు సంఘం మధిర డివిజన్ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు ప్రభుత్వంపై మండిపడ్డారు. మండల కేంద్రంలో రైతు వేదిక నందు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు గురువారం ఆందోళన నిర్వహించారు. అనూహ్యంగా మండల రైతు వేదిక నందు ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక వ్యవసాయ క్షేత్రాలు, సౌర విద్యుత్ కేంద్రాలు, పీఎం కుసుం, వ్యవసాయ యాంత్రీకరణ– డ్రోన్స్ పై వ్యవసాయ శాఖ విద్యుత్ శాఖ అధికారులు సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ సమావేశానికి మధిర వ్యవసాయ శాఖ ఏడిఏ స్వర్ణ విజయ్ చంద్ర, మండల వ్యవసాయ శాఖ అధికారి పసునూరి వినయ్ కుమార్ హాజరయ్యారు. ఈ విషయం తెలంగాణ రైతు సంఘం నాయకులకు, రైతులకు తెలియటంతో మహా ధర్నా కార్యక్రమాన్ని రైతు వేదికకు మార్చారు. మధిర వ్యవసాయ శాఖ ఏడిఏ స్వర్ణ విజయ్ చందర్ మాట్లాడుతుండగా బొంతు రాంబాబు, పొన్నం వెంకటేశ్వరరావు, మడిపల్లి గోపాలరావు, కిలారు సురేష్ ఒక్కసారిగా ఏడిఏ పై ప్రశ్నల వర్షం కురిపించారు. జిల్లావ్యాప్తంగా బోనకల్లు మండలంలోని అత్యధికంగా 21,332 ఎకరాలలో మొక్కజొన్న పంట సాగు చేశారన్నారు. మండలంలో ప్రస్తుతం ఆరు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ద్వారా 3 లక్షల 50వేలకు పైగా మొక్కజొన్న బస్తాలను కొనుగోలు చేశారన్నారు. లక్ష్మీపురం సొసైటీ పరిధిలో కొనుగోలు చేసిన మొక్కజొన్నలను ప్రభుత్వం లారీలు పంపించకపోతే రైతులే లారీలను కిరాయికి తెచ్చుకొని గోదాములకు పంపిస్తున్నారని ప్రభుత్వ తీరుపై వారు మండిపడ్డారు. ప్రభుత్వానికి మొక్కజొన్న కొనుగోలు పై చిత్తశుద్ధి లేదని, ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు సంఘం నాయకులు సమావేశాన్ని నడవనివ్వబోమని అడ్డుకున్నారు. స్పష్టమైన హామీ ఇవ్వాలని అధికారులను నిలదీశారు. అయినా సరే ఏడిఏ నుంచి స్పష్టమైన హామీ రాకపోవడంతో రైతు వేదిక లోనే రైతులు ఆందోళనకు దిగారు. స్పష్టమైన హామీ ఇచ్చేవరకు ఆందోళన విరమించేది లేమని వారు ఏ డి ఏ కి స్పష్టం చేశారు. రైతులు ఆందోళన తీవ్ర రూపం దాల్చుతుండటంతో ఏ డి ఏ మార్క్ఫెడ్ డి ఎం శ్యామ్ కుమార్ కు ఫోన్ చేశారు. అయినా ఆయన నుంచి స్పష్టమైన హామీ రాలేదు. డి ఎం సమాధానం చెప్పే వరకు సమావేశాన్ని నడవనివ్వబోమని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆందోళన మరింత ఉధృతం చేశారు. అధికారులు ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోతే గురువారం మండల తహసిల్దార్ కార్యాలయం ముందు మరల పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని వారు అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం సొసైటీ అధ్యక్షులు మాదినేని వీరభద్ర రావు, తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గుడ్డురి ఉమ, తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కొమ్మినేని నాగేశ్వర రావు, తుళ్లూరు రమేష్, రైతు సంఘం నాయకులు దొండపాటి సత్యనారాయణ, ఎర్రగాని నాగరాజు, ఏడునూతల లక్ష్మణరావు, బంధం శ్రీనివాస రావు, నల్లమోతు నాగేశ్వరరావు, చిట్టిమోదు నాగేశ్వరరావు, నీలకంఠం రాము, తమ్మారపు లక్ష్మణరావు, నల్లమోతు వాణి, నోముల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## తమిళనాడు గవర్నర్ తీరును తప్పపట్టిన - గౌరవరపు జగదీష్



**వైరా మే 7 ప్రజాజ్యోతి :** తమిళనాడు ఎన్నికల్లో సినీ హీరో విజయ్ పార్టీ మెజార్టీని సాధించారు. 234 అసెంబ్లీ సీట్లకు 108 సీట్లను ఆ పార్టీ కైవసం చేసుకుంది ఐదు సీట్లు గెలిచిన కాంగ్రెస్ మద్దతు ఇచ్చింది. అతిపెద్ద పార్టీగా తమిళనాడులో ప్రజలు విజయ పార్టీకి తీర్పునిచ్చారు ఆ పార్టీ అధినేత విజయ్ గవర్నర్ ను కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవకాశం ఇవ్వాల్సిందిగా అని గవర్నర్ ని కోరితే మెజారిటీ తన ముందు చూపించమని ప్రభుత్వ ఏర్పాటుకు నిరాకరించారు. నిజానికి మెజారిటీని అసెంబ్లీలో నిరూపించుకుంటారు. ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించిన పార్టీకి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాన్ని గవర్నర్ కల్పించాల్సి ఉంటుంది. అలా చేయకుండా మోడీ, అమీషా ఆదేశాలతో గవర్నర్ విజయ్ ని ఇబ్బంది పెట్టారు. మొత్తం 118 ఎమ్మెల్యేలను రాజ్ భవన్ లో లెక్కించిన తర్వాతనే ప్రభుత్వ ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేస్తానని చెప్పటం ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి విరుద్ధం. ప్రజలు ఎన్నుకున్న పార్టీని ప్రజాస్వామ్యబద్ధంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి గవర్నర్ ఆహ్వానించాల్సిన అవసరం ఉంది. రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా గవర్నర్ వెవరించిన తీరును మోడీ, అమీషాల నియంతృత్వ విధానాన్ని దేశ ప్రజలు గమనిస్తున్నారని జగదీష్ అన్నారు. 2029 తెలంగాణ ఎన్నికల్లో కల్వకుంట్ల కవితమ్మ ముఖ్యమంత్రి కాబోతున్నారని, తమిళనాడులో విజయ్ మోగించిన దుందుభి కంటే ఎక్కువ ప్రజాదారణతో సింగిల్ పార్టీగా, తెలంగాణలో తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ అధికారంలోకి రాబోతుందని జగదీష్ జోష్యం చెప్పారు. ఎన్నికల రావటమే ఆలస్యం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దతించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఎప్పుడు ఎన్నికలు వస్తాయని ప్రజల ఆశగా చూస్తున్నారు. కవితమ్మని ముఖ్యమంత్రిని చేసి అమ్మపాలను చూడాలని ప్రజల ఆశగా చూస్తున్నారు. ప్రజలు రెండేళ్లు ఓపిక పడితే సుభిక్షమైన పంచ జన్యు పాలన తెలంగాణ ప్రజలు చూస్తారని వైరా నియోజకవర్గ ఇన్చార్జి గౌరవరపు జగదీష్ అన్నారు.

## ఉపాధి సమస్యలు పరిష్కరించండి...

- ఈ నెల 15న కలెక్టరేట్ ముట్టడి జయప్రదం చేయండి...
- వ్యకాస రాష్ట్ర నాయకులు యర్రా శ్రీనివాసరావు...



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఉపాధి కూలీల సమస్యల పరిష్కారంకై ఈ నెల 15వ తేదీన వ్యకాస ఆధ్వర్యంలో జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని తల్లంపాడు, మద్దులపల్లి, తెల్దారుపల్లి గ్రామాల్లో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా యర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ...వామపక్షాల కృషితో ఏర్పడిన ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు మోడీ గత 12 ఏళ్లుగా ఎన్నో కుట్రలు పన్నాడని విమర్శించారు.చట్టం తీసివేస్తే కార్మికులు తిరగబడతారని గ్రహించి బడ్జెట్లో నిధులు తగ్గించుకుంటూ,చివరకు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పేరు మార్చి జీరాంజీ పేరుతో ప్రవేశపెట్టాడని విమర్శించారు.ఉపాధి హామీ చట్టానికి పాత పేరునే కొనసాగించాలని, బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని,పెండింగ్లో ఉన్న ఉపాధి బిల్లులు విడుదల చేయాలని, ఎండాకాలంలో మౌలిక వసతులు కల్పించాలని, రోజుకు రూ.600 గౌరవ వేతనం ఇవ్వాలని కోరుతూ పలు డిమాండ్లతో కలెక్టరేట్ ఈ ముట్టడిని చేపడుతున్నామని కార్మికులు అధిక సంఖ్యలో హాజరై ముట్టడిని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు తమ్మినేని వెంకట్రావు, వ్యకాస సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వడ్లమూడి నాగేశ్వరరావు, మండల నాయకులు యామిని ఉపేందర్, పల్లె శ్రీనివాసరావు, వట్టికోట నరేష్,గుడిబోయిన అరవింద్, పగిడిపల్లి ఉపేందర్, మడిపల్లి వెంకన్న, మల్లెబోయిన రాజశేఖర్, చిరంజీవి, పగిడిపల్లి ఉపేందర్, వెంకట్రావు, దొనకొండ ముత్త య్య, పెండ్యాల నాగేశ్వరరావు,తుమాటి నాగయ్య, కర్లపూడి వెంకటేశ్వర్లు, గుంటి వెంకన్న, రాజు, వంశీ, సాయి తదితరులు పాల్గొన్నారు.